క్లుప్తంగా

ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించిన డీపీఓ

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ నీలోహన మంగళవారం సందర్శించారు. నాగులవంచ ఆరోగ్య ఉపకేంద్రాన్ని నేషనల్ హెల్త్ మిషన్ బృందం తనిఖీ చేయనుండటంతో ఆమె ఉప కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం గంగారం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పాడుతుందని విద్యుత్‌శాఖ రూరల్ ఏఈ సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి బేతుపల్లి, తాళ్లమడ, చిన్నపాకలగూడెం, రామగోవిందాపురం గ్రామాల ప్రజలు, వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

చింతకాని: మండల పరిధిలోని చినమండవ మున్నేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మున్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం మేరకు ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేందర్ హెచ్చరించారు.

చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



మాట్లాడుతున్న వెంగళ సురేష్

సత్తుపల్లిటౌన్: నియోజకవర్గానికి మంత్రి కేటీఆర్ వాగ్దానాలు, జీఓలకే పరిమితం కాకుండా వెంటనే ప్రొసిడింగ్స్ లబ్ధిదారులకు అందించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ దళిత సంఘం బాధ్యుడు వెంగళ సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక కొండూరు సుధాకర్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముల్లంగి రమేష్, ప్రభాకర్, వినయ్, ఉదయ్, మల్లయ్య, కాంతారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఆర్భాటంగానే 'గృహలక్ష్మి'

ఎర్రుపాలెం: ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయంలో ఎన్నికల ఆర్భాటంగానే ప్రభుత్వం గృహలక్ష్మి లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేసిందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. డబుల్‌బెడ్‌రూంలు ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ మాట తప్పి తూతూ మంత్రంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం సరికాదని విమర్శించారు.

యూరియా పంపిణీ

ముదిగొండ: మండలపరిధిలోని వల్లాపురంలో రైతులకు 556 యూరియా బస్తాలను మంగళవారం పంపిణీ చేసినట్లు ముదిగొండ సొసైటీ సీఈఓ వెంటరత్నం తెలిపారు. వల్లాపురంలోని సొసైటీ గోడౌన్ వద్దకు యూరియా బస్తాలు వచ్చాయని సమాచారం రావడంతో సమీప గ్రామాల రైతులు పెద్దఎత్తున యూరియా బస్తాల కోసం వచ్చారు. వల్లాపురం, అమ్మపేట, ముత్తారం, వనంవారి కిష్టాపురం, పమ్మి, కోదండరామాపురం గ్రామాలకు చెందిన 300 మంది రైతులు యూరియా బస్తాల కోసం వచ్చారు. యూరియా బస్తాల కొరత లేకుండా సరఫరా చేయాలని రైతులు కోరారు.

ఆర్థికసాయం



ముదిగొండ: మండలపరిధిలోని గోకినేపల్లికి చెందిన దరిపల్లి ప్రసాద్, ఆయన కుమారుడు సాయిరాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్యఖర్చుల నిమిత్తం శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ప్రతినిధులు రూ.6వేలు ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు దరిపల్లి వీరబాబు, కానుగుల రాధాకృష్ణ, మొగిలిచర్ల సైదులు, నాంపల్లి పాపారావు, కంభంపాటి రమేష్, తిగుళ్ల వెంకటరమణ, సాయి, రమేష్, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

అర్ధాకలితోనే చదువులు..!

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెతో విద్యార్థులకు ఇక్కట్లు

- ఇంటి నుంచే బాక్సులు తెచ్చుకుంటున్న పిల్లలు
- పలుచోట్ల ప్రైవేట్ వ్యక్తులతో వంట తయారీ
- సమస్యలు పరిష్కరించాలని కార్మికుల వేడుకోలు



మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

చింతకాని: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అర్ధాకలితోనే చదువులు సాగిస్తునాన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని గత నెల 28 నుంచి సమ్మె చేస్తున్నారు. కార్మికుల సమ్మెతో పాఠశాలల్లోని విద్యార్థులకు పూర్తిస్థాయిలో భోజనం అందక అర్ధాకలితో అలమటిస్తున్నారు. మండలంలోని కొన్ని పాఠశాలల్లో సర్పంచ్‌లు, విద్యా కమిటీ చైర్మన్లు ప్రత్యేకంగా మనుషులను ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజనాన్ని తయారు చేయిస్తుండగా, మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులే ఇంటి నుంచి బాక్సులు తెచ్చుకుంటున్నారని ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు.

అందని నాణ్యమైన భోజనం..

ఇదిలాఉండగా వంట గదుల నిర్మాణాలపై కూడా శ్రద్ధ చూపకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. కొన్నేళ్లుగా చెట్ల కింద, ఆరుబయట, పాడుబడిన తరగతి గదుల్లో భోజనాన్ని తయారు చేస్తుండటంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందటం లేదు. పాఠశాలల అభివృద్ధికి ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనఊరు–మనబడి కార్యక్రమం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో చేపట్టిన వంటగది నిర్మాణాలు కూడా పూర్తికాక నత్తనడకన సాగుతున్నాయి. అలాగే గత మార్చి నెల నుంచి మధ్యాహ్న భోజన బిల్లులతో పాటు పెంచిన గౌరవ వేతనాలు కూడా కార్మికులకు చెల్లించటం లేదు.

పెండింగ్‌లో బిల్లులు, వేతనాలు

మండలంలో ఉన్న 30 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 12 ఉన్నత పాఠశాలల్లో మొత్తం 87 మంది మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు భోజనం తయారుచేస్తున్నారు. 2022 మార్చి 15న సీఎం కేసీఆర్ అసెంబ్లీలో మధ్యాహ్న భోజన కార్మికులు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అదనంగా రూ.2 వేలు పెంచుతున్నట్లు జీఓ విడుదల చేసినప్పటికీ నేటివరకు పెంచిన వేతనాలు చెల్లించలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీఓ నెం. 8 ప్రకారం వేతనాలను చెల్లించాలని, పెండింగ్ బిల్లులతో పాటు కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం అదనంగా బడ్జెట్‌ను కేటాయించాలని, వంట గదుల నిర్మాణం, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలనే ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోరుతూ సమ్మె చేస్తున్నట్లు కార్మికులు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మధ్యాహ్న భోజన పథకంలోని సమస్యలను పరిష్కరించి పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. పెండింగ్ బిల్లులతో పాటు పెంచిన గౌరవ వేతనాన్ని చెల్లించాలి. కొత్త మెనూ ప్రకారం బడ్జెట్‌ను కేటాయించాలి, కార్మికులకు సామాజిక భద్రత, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలి. గదులు లేక ఆరుబయటే వంట చేయటం చాలా ఇబ్బందిగా ఉంది. వంట గదులను నిర్మించాలి. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తాం.

– దంతెలపల్లి సులోచన, ఏజెన్సీ నిర్వాహకురాలు, మత్కేపల్లి, చింతకాని మండలం

ఇబ్బంది లేకుండా చేస్తున్నాం



కార్మికుల సమ్మెతో విద్యార్థులకు పూర్తిస్థాయిలో నాణ్యమైన భోజనాన్ని అందించటం కష్టతరంగా ఉంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని భోజనాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులు తెలియజేశాం. అలాగే పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయట మధ్యాహ్న భోజనం తయారు చేయటం ఏజెన్సీ నిర్వాహకులకు ఇబ్బందిగానే ఉంది. పెండింగ్ బిల్లులు, పెంచిన గౌరవ వేతనాలను చెల్లించేందుకు కృషి చేస్తున్నాం.

– శ్యాంసన్, మండల విద్యాశాఖాధికారి, చింతకాని

సొంతింటి కల సాకారం..



మధిర: మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు



తల్లాడ: మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు

మధిర: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు సొంత ఇంటి కల సాకారమవుతుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. మధిర పట్టణంలోని రెడ్డిగార్డెన్స్ కల్యాణ మండపంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంగళవారం మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా నిలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత, ఎంపీపీ లలిత, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లాది వాసు, ధరావత్ మాధవి, వైవిఅప్పారావు ఏఎంసీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: సీఎం కేసీఆర్ పేదల పక్షపాతని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ బి శ్రీనివాసరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలీ, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బోనకల్: మండల కేంద్రంలోని సాయిబాబా కల్యాణ మండపంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావుతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీఓ అశోక్, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, వైస్ ఎంపీపీ రమేష్, కోఆప్షన్ సభ్యులు మాలుద్దీన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తల్లాడ: మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల సంక్షమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దొడ్డా చిన్న శ్రీనువాసరావు, నాయకులు సుంకర రోశయ్య, గొడ్ల ప్రభాకర్, ఇస్నేపల్లి పిచ్చయ్య, శ్రీనువాసరావు, షేక్ హుస్సేన్, జానీ, పెద్ద కృష్ణయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దళితబంధుతో ఆర్థిక పురోగతి



సత్తుపల్లిటౌన్: పాలాభిషేకం చేస్తున్న మహేష్



కల్లూరు రూరల్: కిష్టయ్య బంజరలో..

సత్తుపల్లిటౌన్: దళితబంధు పథకంతో దళితులు ఆర్థికంగా పురోగతి సాధిస్తారని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని కుటుంబాలకు ప్రకటించిన సందర్భంగా మంగళవారం పట్టణంలోని వార్డుల్లో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చిత్రపటాలకు పూలు, పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్లు మేకల భవని, నడ్డి ఆనందరావు, అద్దంకి అనిల్, గుండ్ర రాఘవేందర్, సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె రఫీ, మల్లూరు అంకమరాజు పాల్గొన్నారు.

కల్లూరు రూరల్: సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలకు దళితబంధు అమలుకు మండలంలోని కిష్టయ్యబంజర గ్రామ దళితసంఘ నాయకుల ఆధ్వర్యంలో కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జంగం నరసింహరావు, శిరసాని రాజు, శ్రీను, వేము, జ్యాకోబు, చల్మయ్య, చిన్న రాములు, రాము, పుల్లాచారి పాల్గొన్నారు.

దళితబంధు ప్రకటనపై మండలంలోని చెన్నూరులో నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే సండ్ర వీరయ్య నాయకత్వానికి అండగా నిలుస్తామని, అఖండ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందజేస్తామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. ఎంపీటీసీలు జిలుగు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ శిరసాన్ని రాధమ్మ, జీనుగుదాసు, నిడికొండ వెంకటేశ్వర్లు, కాకి విజయ, జక్కుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలతో ఆరోగ్య వెలుగులు



క్రీడా కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, అధికారులు

కారేపల్లి: క్రీడా ప్రాంగణాలతో పల్లెల్లో ఆరోగ్య వెలుగులు నిండనున్నాయని జెడ్పీటీసీ వాంకుడోతు జగన్ నాయక్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్రీడా ప్రాంగణాలకు క్రీడా కిట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వంకాయల సురేష్ కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎస్ఐ పుష్పాల రామారావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మాజీ ఆత్మాకమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, ఎంపీఓ చెరుకుమళ్ల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రీడా సామగ్రి పంపిణీ

కొణిజర్ల: తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు సంబంధించి క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె మహాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 27 పంచాయతీలకు గాను 27 తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయగా ఆడలాడే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం క్రీడా మెటీరియల్ అందజేస్తున్నట్లు తెలిపారు.

పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి..



మాట్లాడుతున్న బొంతు సమత

వైరా: వైరా మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం మరింత మెరుగు పరచాలని అభివృద్ధి పనులు అధికారుల పర్యవేక్షణలో జరపాలని వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత అన్నారు. మంగళవారం వైరా సీపీఎం కార్యాలయంలో సీపీఎం నగర శాఖ సమావేశంలో ఆమె మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో విష జ్వరాలు పెరిగి పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బొంతు రాంబాబు, రామారావు, కృష్ణవేణి, ప్రసాద్, అమరేంద్ర, నరసింహాచారి, నారాయణరెడ్డి, రజిని, కళావతి, మల్లిక, పద్మావతి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు యువత కదిలిరావాలి

వైరా: నిరుద్యోగ యువత సమస్యలు పరిష్కరించాలని డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10న ఖమ్మంలో నిర్వహించే భారీ ప్రదర్శన, కలెక్టరేట్ ఎదుట చేపట్టు ధర్నాకు యువత అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బోడేపూడి భవన్‌లో డీవైఎఫ్ఐ వైరా, కొణిజర్ల మండల బాధ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల్‌పాషా, మురళి, నాగిరెడ్డి, కిషోర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దాడులకు పాల్పడుతున్న నాయకులు

మధిర: ప్రజా సమస్యలను పరిష్కరించమని అడిగితే బీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, మండలాధ్యక్షుడు గుండా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని, కళ్యాణ మండపానికి వస్తున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు రోడ్డు చూపించేందుకు అక్కడ ఉన్న స్థానికులతో కలిసి బీజేపీ నాయకులు ఉన్నారని, వారిపై బీఆర్ఎస్ నాయకులు దాడికి పాల్పడ్డారన్నారు. ఇలాంటి దాడులకు భయపడమని, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తామన్నారు. నరసింహారావు, పగడాల నాగేంద్రబాబు, శంకర్ ఉన్నారు.

అరెస్టు అమానుషం

పెనుబల్లి : సీపీఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అమానుషమని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లు మంగళవారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ, ఆశ , మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ నిర్వహించన్ను ఆర్డీవో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు నాయకులు చలమాల విఠల్‌రావు, గాయం తిరుపతిరావు, బెజవాడ సాయిశేషులను అరెస్టు చేయడం అమానుషమన్నారు. డాక్టర్ మట్టా రాగమయి, మిట్టపల్లి నాగమణి, వంగా నాగకృష్ణ, కంటే సత్యం, అనూష, రామకృష్ణ, సందీప్, బాజీ, కిరణ్, రాజేశ్వరరావు, అరుణ్‌ప్రతాప్, శైలజ, పావని తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైరా: కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ సాధ్యమని టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కట్ల రంగారావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే ఆరు సంక్షేమ గ్యారంటీ స్కీముల గురించి మంగళవారం వైరాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్ల సంతోష్, రేచర్ల రాముడు, నాగరాజు, రంగారావు, భాస్కర్, వీరబాబు, సత్యనారాయణ; సంతోష్ , రాజేష్‌నాయక్, సైదానాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

ఆట వస్తువుల వితరణ



సామగ్రి అందజేస్తున్న ఎస్సై రామారావు

కారేపల్లి: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థులకు రూ.25 వేల విలువ చేసే ఆట వస్తువులను ఎస్సై పుష్పాల రామారావు మంగళవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ఎస్ఆర్ఐ దుర్గ రాజ్‌కుమార్ సహకారంతో రూ.25వేలు విలువ చేసే సామగ్రి పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కవిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

కల్లూరు రూలర్: బాలిక అదృశ్యమైన ఘటనపై మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముచ్చవరం గ్రామానికి చెందిన ఓ బాలిక కల్లూరులోని ఒక ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. ఈనెల 27న కళాశాల నుంచి మధ్యాహ్నం ఇంటికి వచ్చి ఎటో పోయింది. కుటుంబ సభ్యులు ఎంతగాలించినా ఆచూకి తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పి.రఘు తెలిపారు.

రైతులకు రుణాలు పంపిణీ

తల్లాడ: మండలపరిధిలోని కుర్నవల్లి సొసైటీలో మంగళవారం రుణమాఫీ పొందిన రైతులకు సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొసైటీలో రుణమాఫీ వచ్చిన రైతులందరూ తిరిగి పొలం పాస్‌బుక్, ఆధార్ కార్డుతో సొసైటీలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కందుల ఆనందరావు, సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డి, రైతులు బొగ్గుల కోటారెడ్డి, కృష్ణారెడ్డి, కర్నాటి వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


మంత్రిపై చర్య తీసుకోవాలి



మధిర: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మధిర: లఖింపూర్ కెరీలో నలుగురు రైతులు, ఒక విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఆశిష్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మధిర పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి మందా సైదులు, అధ్యక్షుడు పాపినేని రామ నరసయ్య మాట్లాడుతూ... చట్టం ధనవంతులకు చుట్టంగా మారిందని, ఇంతకంటే దుర్మార్గమైన చర్య మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, తేలప్రోలు రాధాకృష్ణ, వడ్రానపు మధు, శంకర్ రావు, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ వారోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న అటవీ సిబ్బంది

మధిరరూరల్: అటవీ సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మధిర మండలంలోని రొంపిమల్ల గ్రామ సమీపంలో ఉన్న ఎండపల్లి గుట్టల్లో అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో అటవీ సంరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అటవీ సంరక్షణపై అవగాహన కల్పించారు. ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెం గ్రామ సమీపంలోని అడవుల్లో ర్యాలీ నిర్వహించారు. మధిర రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని కోరారు.

మధ్యంతర భృతి పెంచాలి..



వైరా: నినాదాలు చేస్తున్న పెన్షనర్లు



తల్లాడ: నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



ఎర్రుపాలెం: మామునూరులో..

వైరా: ప్రభుత్వం ప్రకటించిన పీఆర్‌సీ కమిటీ ఏర్పాటుకు హర్షం వ్యక్తం చేస్తూ ఐఆర్(మధ్యంతర భృతి) కనీసం 12 శాతం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వైరాలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.వలీజాన్, అరుణ, టీవీ కృష్ణయ్య సూరీ, పంతులు, సుబ్బయ్య శరత్‌బాబు, వెంకటేశ్వరరావు, పెంటయ్య, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం పీఆర్సీ కమిటీని నియమించడపై హర్షం వ్యక్తం చేస్తు, ఐఆర్‌ను 15శాతం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. సత్తుపల్లిలో మంగళవారం విలేకరుల సమావేశంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, భద్రుద్దీన్‌లు మాట్లాడారు.

తల్లాడ: మధ్యంతర భృతి 5 శాతం నుంచి 20 శాతానికి పెంచాలని మండలంలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

ఎర్రుపాలెం: మండలంలోని పలు గ్రామాల్లోని యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయులు మంగళవారం ప్రభుత్వ తీరును నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేశారు. మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, అనుమోలు కోటేశ్వరరావులు మాట్లాడుతూ... ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా ఏక పక్షంగా కేవలం మధ్యంతర భృతిని ప్రకటించడం సరికాదన్నారు. నాయకులు శాంత బాబు, రాజారావు, సత్యనారాయణ, రాము, జగదీష్, సునీత, రమాదేవి, నరసింహారావు, సతీష్, మారాబత్తుల జమలయ్య, తదితరులున్నారు.